## విద్యార్థులు చెడుకు దూరంగా ఉండాలి

**పోలీసు అమరవీరుల సంస్మరణలో ఎస్పీ చెన్నూరి రూపేశ్**

సంగారెడ్డి, అక్టోబర్ 25 : విద్యార్థి దశ లోనే చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరం గా ఉండాలని, ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకు నేందుకు పట్టుదలతో ప్రయత్నించాలని ఎస్పీ చెన్నూరి రూపేశ్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని రాయల్, తేజ ప్రైవేటు కళాశాల లో ఆయా కళాశాలల యాజమాన్యాల ఆధ్వ ర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఎస్పీ ప్రారంభించారు. వేడుకల్లో రాయల్ కళాశాల డైరెక్టర్ కృపానిధి, తేజ కళా శాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆయా కళా శాలల ఉపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎస్పీ రూపేశ్

## యువత పొగాకుకు దూరంగా ఉండాలి

పొగాకు నియంత్రణపై ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

సదాశివపేట, అక్టోబర్ 25 : యువత పొగాకుకు దూరంగా ఉండాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం 60 రోజుల టొబాకో ఫ్రీ యూత్ క్యాంపియన్‌లో భాగంగా బస్టాండ్, ప్రభుత్వ దవాఖాన, ప్రధాన కూడళ్ల వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీ సర్ డాక్టర్ శ్రీకాంత్, మల్లిఖార్జున్, భూదేవి, వినోద, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## బాధితుడికి పరామర్శ

కల్హేర్, అక్టోబర్ 25: కల్హేర్ మండల పరిధి లోని దేవునిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ నాయకుడు మన్నె భూపాల్ రోడ్డు ప్ర మాదంలో గాయపడ్డారు. సమాచారం తెలు సుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నాయ కుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, మండ లాధ్యక్షుడు రాంసింగ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దిలీప్ కుమార్ నాయకులు పండరి, నారాయణ, కిష్టారెడ్డి, సంగమేశ్వర్, నారా యణ తదితరులు ఉన్నారు.

నాయకుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## హ్యాపీ హెల్త్ కేర్ దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే

సంగారెడ్డి, అక్టోబర్ 25 : ఉరుకులు, పరు గుల జీవితంలో ప్రజలకు ఆరోగ్యం కాపా డుకోవడం ముఖ్యమని, ఎంత పని ఒత్తిడి ఉన్నా ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటిం చాలని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సూచిం చారు. శుక్రవారం పట్టణంలోని బైపాస్ రోడ్డులో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు మందుల వరలక్ష్మి కూ తురు డాక్టరు శిల్ప ముదిరాజ్ ఇటీవల ప్రారంభించిన హ్యాపీ హెల్త్‌కేర్ మల్టీస్పెషాలిటీ క్లినిక్‌ను ఎమ్మెల్యే సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. పట్టణ అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు, కౌన్సి లర్ రామప్ప, మాజీ కొండల్‌రెడ్డి, చిట్కుల మల్లేశం, జీవి శ్రీనివాస్ ఉన్నారు.

ఎమ్మెల్యేను శాలువాతో సత్కరిస్తున్న డాక్టర్ శిల్ప ముదిరాజ్

## అభివృద్ధే లక్ష్యం

బొల్లారం, అక్టోబర్ 25 : ప్రజా సం క్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రతి వార్డును అభి వృద్ధి చేస్తున్నట్లు బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 9, 10, 18 వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 50 లక్షల నిధులతో బీరప్ప బస్తీ, కేబీ ఆర్ కాలనీల్లో ప్రజల అవసరాలకు అనుగు ణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలి పారు. కౌన్సిలర్లు బీరప్ప యాదవ్, నరసిం హారాజు, ఏఈ కిష్టయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి

## ఓటు హక్కుకు దరఖాస్తులు చేసుకోవాలి

జహీరాబాద్, అక్టోబర్ 25 : పట్టభద్రు లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకు నేందుకు అర్హత కలిగిన ఓటర్లు దరఖాస్తులు చేసుకోవాలని న్యాల్‌కల్ మండల తహసీ ల్దార్ భూపాల్ సూచించారు. శుక్రవారం స్థా నిక కార్యాలయ అవరణలో ఓటర్ల నమోదు నోటిఫికేషన్‌ను బోర్డుపై ప్రదర్శించారు. పూర్తి వివరాలతో నవంబర్ 6వ తేదీలోగా దరఖా స్తులు చేసుకోవాలని సూచించారు.

## మృతదేహం మెడికల్ కళాశాలకు అప్పగింత

హత్నూర, అక్టోబర్25 : వ్యక్తి మృత దేహం మెడికల్ కళాశాలకు అప్పగించిన సం ఘటన హత్నూర మండలం గుండ్లమా చునూర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రా మానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యా యుడు సాయమొల్ల చంద్రయ్య భార్య రుక్మిణి (54) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందింది. చంద్రయ్య తన భార్య మృతదేహాన్ని సంగారెడ్డి సమీపంలోని ఎమ్మెన్నార్ మెడికల్ కళాశాలకు అప్పగిం చారు. గతంలో చంద్రయ్య తండ్రి మృత దేహం, నేడు భార్య మృతదేహం మెడికల్ కళాశాలకు అప్పగించి పలువురికి ఆద ర్శంగా నిలిచారు.

## ఇన్నోవేషన్ మారథాన్‌లో పాల్గొనాలి

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 25 : విద్యా ర్థుల వినూత్న ఆలోచనలకు చక్కని వేదిక స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్-2024 అని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠ శాల నుంచి విద్యార్థులను పాల్గొనేలా ప్రోత్స హించాలన్నారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చన్నారు. రిజిస్ట్రేషన్, కోర్సు పూర్తి చేయడం, ఐడియా, ప్రోటోటైపింగ్ సమర్పణ నమోదు చేసేం దుకు ఉపాధ్యాయుల సహకారం తీసుకోవా లన్నారు. నవంబర్ 30లోగా ప్రతి పాఠశాల పూర్తి చేయాలన్నారు. సందేహాల నివృత్తి కోసం జిల్లా సైన్స్ అధికారిణి 63022 9235 నెంబరుపై సంప్రదించాలని సూ చించారు.

## ముగ్గురు మహిళల అరెస్టు, రిమాండ్

కల్హేర్, అక్టోబర్ 25 : ఇంటికి వేసిన తాళం పగుల గొట్టి బంగారం, వెండి, నగదును దొంగిలించిన ముగ్గురు మహిళలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై వెంక టేశం తెలిపారు. కల్హేర గ్రామానికి చెందిన బత్తిని పద్మవ్వ 15న మధ్యాహ్నం 2గంట లకు ఇంటికి తాళం వేసి గ్రామ శివారులోని పొలానికి వెళ్లింది. పొలం పనులు ముగించు కొని సాయంత్రం 5గంటలకు ఇంటికి చేరు కోగా, ఇంటికి వేసిన తాళం పగులగొట్టి ఉన్న ది. రెండు తులాల బంగారం పుస్తెల తాడు, 5 మాసాల బంగారం చెవి కమ్మలు, 20తు లాల వెండి కడియాలు, 10 తులాల వెండి పట్టగొలుసులు, రూ. 30 వేలు చోరీకి గురయ్యా యి. బత్తిని పద్మవ్వ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. దొంగతనం చేసిన మహి ళలను గు ర్తించి అరెస్టు చేసి విచారించామ న్నారు. కల్హేర్ గ్రామానికి చెందిన మీసాల గంగవ్వ, చేగొళ్ల చంద్రకళ, అల్లపురం ఉమా లను పట్టుకొని వారి వద్ద నుంచి చోరీ చేసిన సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. ముగ్గురు మహిళలను అరెస్టు చేసి, రిమాం డ్‌కు పంపించినట్లు ఎస్సై తెలిపారు.

# ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి

**ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

హత్నూర, అక్టోబర్ 25 : రైతులు పండించిన ప్రతి ధాన్య పుగింజనూ ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సునీ తాలక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం హత్నూర, దౌల్తాబాద్, కాసాల, దేవులపల్లి, నవాబుపేట, చీక్‌మద్దూర్, సిరిపుర, నాగు లదేవులపల్లి, దౌలాపూర్, మంగాపూర్ గ్రామా ల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యంతో సహా కొను గోలు చేయాలన్నారు. అనంతరం మండలంలో పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ నర్సింహులు, తహసీల్దార్ ఫర్హీన్‌షేక్, ఏవో శ్రీనివాస్‌రావు, ఏపీఎం దేవేందర్, నాయకులు దామో దర్‌రెడ్డి, వీరేశంగౌడ్, నర్సింహారెడ్డి, రాంరెడ్డి, అంబటి అర్జున్, కృష్ణ, రవి, నరేందర్, కిశోర్, శేఖర్‌గౌడ్, శ్రీకాంత్, వీరేందర్, ఇబ్రహీం, ఇంద్రశేఖర్‌రెడ్డి, మేరాజ్, అజ్జు తదితరులు పా ల్గొన్నారు.

దేవులపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

## దిగ్వాల్‌లో దుర్గాదేవి విగ్రహప్రతిష్ఠాపన

కోహీర్, అక్టోబర్ 25 : మండలంలోని దిగ్వాల్ గ్రామంలో పునర్మించిన దుర్గాదేవి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను శుక్రవారం వైభవంగా ప్రారంభించారు. వేడుకలను పురస్కరించు కొని దుర్గాదేవి విగ్రహానికి జలాదివాసం, ష య్యాదివాసం, ధాన్యదివాసం, తదితర పూ జలు చేశారు. ఆలయావరణలో ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో హోమం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విఠల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంజులాశ్రీనివాస్‌గౌడ్, రామలింగారెడ్డి, మల్లికార్జున్‌గౌడ్, సతీశ్‌గౌడ్, రమేశ్‌గౌడ్, వేణుగోపాల్‌గౌడ్, పాండురంగా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేవతామూర్తుల విగ్రహాలకు జలాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

## మంచి నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తొద్దు

రాయికోడ్, అక్టోబర్ 25 : మండలం లోని అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ పథ కంలో సరఫరా అయే తాగునీటికి ఇబ్బం దులు లేకుండా చూడాలని జహీరాబాద్ ఆర్ డబ్ల్యూఎస్ డీఈఈ సాబేర్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడ్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ మంచి నీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ కార్యాక్రమంలో ఆయన మా ట్లాడారు. సమావేశంలో ఎంపీడీవో షరీఫ్, ఎంపీవో అంజలిదేవి, ఏఈ తహ, సిబ్బంది ఉన్నారు.

## సీసీ రోడ్డు పనుల పరిశీలన

పటాన్‌చెరు, అక్టోబర్ 25 : పటాన్‌చెరు మార్కెట్‌లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ పరిశీలిం చారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్‌లోని పాత మార్కెట్ రోడ్డు, పోలీస్‌స్టేషన్ వెనుక భాగం నుంచి గౌతమ్‌నగర్, శాంతినికేతన్ పాఠశాల వరకు జీహెచ్‌ఎంసీ నిధులు రూ. 2 కోట్లతో నూతనంగా సీసీ రోడ్డు పనులు జరు గుతున్నాయి. ఈ సందర్భంగా రోడ్డు పను లను వారు పరిశీలించారు. కాంట్రాక్టర్ త్వర గా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ డీఈ నరేందర్, ఏఈ సురేశ్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## రైతులకు అండగా నిలుస్తాం

పటాన్‌చెరు, అక్టోబర్ 25 : రైతులకు అండగా నిలుస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు, ముత్తంగి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్‌లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గంలో 10 కొ నుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పీఏసీఎస్ చైర్మన్లు రాఘవేంద్రరెడ్డి, భిక్షపతి, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, నాయ కులు నరసింహారెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

**పాడిరైతుకు నష్టపరిహారం అందజేత**

జిన్నారం, అక్టోబర్ 25 : కాలుష్య జలాలు తాగి 18 బర్రెలు మృతి చెందిన సంఘటనలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బాధితునికి అండగా నిలిచారు. పరిశ్రమ యాజమాన్యాలతో మాట్లాడి నష్టపరిహారం ఇప్పించారు. గడ్డపోతారం మోడల్ ఇండ స్ట్రీస్ అసోసియేషన్‌తో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చర్చించి బాధితునికి రూ.16 లక్షల నష్టపరిహారం ఇచ్చేందుకు ఒప్పిం చారు. శుక్రవారం బాధితుడికి ఎమ్మెల్యే చెక్కును అందజేశారు. మాజీ సర్పంచ్‌లు ప్రకాశ్‌చారి, నీరుడిశ్రీనివాస్, మాజీ ఎంపీ టీసీ బశెట్టి రాజు, మోడల్ ఇండస్ట్రీస్ అసోసి యేసన్ ప్రతినిధి మూర్తి, నర్సింగ్‌రావు, గణే శ్, నరేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత పాటించాలి

కంది, అక్టోబర్ 25 : పరిసరాల పరిశుభ్ర తతోనే సీజనల్ వ్యాధులను నివారించవచ్చని జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా పేర్కొన్నారు. శుక్రవారం కంది మండల పరి ధిలోని కాశీపూర్‌లో నిర్వహించిన స్వచ్ఛద నం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో పర్యటించి పరిశుభ్రతపై అవగా హన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో మహేందర్‌రెడ్డి, అంగన్ వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపంపై అవగాహన

గుమ్మడిదల, అక్టోబర్ 25 : మండ లంలోని అన్నారం గ్రామంలో అయోడిన్ లోప నివారణపై అవగా హన కార్యక్రమాన్ని మండల వైద్య సిబ్బంది నిర్వహించారు. శుక్రవారం అన్నారం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎం పీహెచ్‌ఈవో శ్రీనివాస్ రావు, ఏఎన్ ఎం వసంత, పంచాయతీ ఈవో సం గీత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొ న్నారు.

అన్నారంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

## అమీన్‌పూర్‌లో మహిళ ఆత్మహత్య

అమీన్‌పూర్ అక్టోబర్ 25: భర్త వివాహే తర సంబంధం పెట్టుకోవడంతో విరక్తి చెందిన మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మున్సిపాలిటీ పరిధిలోని ఐలాపూర్‌కు చెందిన సునీత, భర్త వివాహేతర సంబంధం పెట్టుకొని నిత్యం మానసికంగా, శారీరకంగా వేధించడంతో విరక్తి చెంది ఉరి వేసుకొని అత్మహత్యకు పా ల్పడింది. సునీత అన్న శ్రీను ఫిర్యాదు మేర కు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పటాకులు నిల్వ ఉంచిన వ్యక్తిపై కేసు

రామచంద్రాపురం, అక్టోబర్ 25 : ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా అధిక మొత్తంలో పటాకులు నిల్వ ఉంచిన ఓ వ్యక్తిపై ఆర్సీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. ఆర్సీపురం డివిజన్‌లోని అశోక్‌నగర్‌లో ఆదినారాయణ ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద మొత్తంలో పటాకులు తెచ్చి నిల్వ ఉంచాడు. విశ్వస నీయ సమాచారం మేరకు పోలీసులు ఆయా ప్రదేశాలకు వెళ్లి చూడగా అక్కడ పెద్ద మొత్తంలో పటాకులు నిల్వ ఉన్న విష యాన్ని పోలీసులు గ్రహించారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఎస్సై నారా యణగౌడ్ పటాకులను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

కల్హేర్/సిర్గాపూర్ అక్టోబర్ 25: చిన్న చిన్న పొరపాట్లతో రూ.2 లక్షలు రుణమాఫీ కాని రైతులకు కూడా మాఫీ అయ్యే విధంగా చూడాలని అధికారులకు సూచించామని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీ వరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధి లోని బీబీపేట్, ఫత్తేపూర్, సిర్గాపూర్ మండ లంలోని పోచాపూర్, బొక్కస్‌గావ్ గ్రామా లల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధా న్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారం భించారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అయ్యే విధంగా అధికారులకు సూచించామ న్నారు. బీబీపేట్, బొక్కస్‌గావ్ పీఏసీఎస్ చైర్మన్లు నరేందర్‌రెడ్డి, గుండు వెంకట్‌రాము లు, నాయకులు పాల్గొన్నారు.

బీబీపేట్‌లో వరి ధాన్యం తూకం చేస్తున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

## పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో

సిర్గాపూర్, అక్టోబర్ 26 : మండలంలోని కడ్పల్ గ్రామంలోని పాఠశాలలను శుక్ర వారం డీఈవో వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు స్థానిక ప్రాథమిక పాఠశా లలో విద్యార్థుల గైర్హాజరుపై ఆయన మండి పడ్డారు. స్థానికంగా మొత్తం 124 మందికి, ఈరోజు 90 మంది హాజరయ్యారని, హెచ్ ఎం బన్సీలాల్ డీఈవోకు వివరించారు. విద్యార్థులు రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కడ్పల్ ప్రైమరీ స్కూల్‌ను తనిఖీ చేస్తున్న డీఈవో వెంకటేశ్వర్లు

## కార్మిక సంక్షేమానికి కృషి

బొల్లారం, అక్టోబర్ 25 : ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలోని వింధ్య ఆర్గానిక్స్ పరి శ్రమ కార్మికులకు నూతన వేతన ఒప్పందం చేశారు. రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి రూ.10,100 వేతన ఒప్పందాన్ని అమలు పరిచేలా ఈ మేరకు కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ సమక్షంలో ఒప్పంద పత్రాలను కార్మికులకు అందజేశారు. యూ నియన్ జనరల్ సెక్రెటరీ భాస్కరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్, కార్మికులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్ల ఎంపికలో విజేతగా గ్రీన్ జట్టు

అండర్-23 విభాగంలో జరిగిన ఫైనల్స్‌లో గెలుపొందిన గ్రీన్ జట్టు

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 25 : మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 4 రోజులుగా జరుతున్న అండర్-23 లీగ్ పో టీల్లో భాగంగా శుక్రవారం కొండాపూర్ మండలం చీమలదారి కోనాపూర్‌లో జరిగిన ఫినల్ మ్యాచ్‌లో గీన్ జట్టు విజయం సాధిం చింది. గ్రీన్, పింక్ జట్ల జరిగిన ఫైనల్స్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన గ్రీన్ నిర్ధారిత 50 ఓవర్లలో 274 పరుగులు చేసిం ది. గ్రీన్ జట్టులో విక్రం 100 పరుగులు నాటౌట్, సాయిప్రణీత్ 25, యోగేశ్వర్ 25, చరణ్ 22 పరుగులు చేశారు. పింక్ జట్టు బౌలింగ్‌లో సద్దాం 3 వికెట్లు, హిశాంత్ 2 విట్లు తీశారు. తర్వాత బ్యాటింగ్ చేసిన పింక్ జట్టు 34.2 ఓవర్లలో 172 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఈ జట్టులో శ్రీశాంత్ 75 పరుగులు, హిశాంత్ 23 పరుగులు చేశారు. గ్రీన్ జట్టు బౌలింగ్‌లో వేదాంత్ 4, యోగే శ్వర్ 2 వికెట్లు తీశారు. దీంతో గ్రీన్ జట్టు 106 పరుగుల తేడాతో విజయం సాధిం చింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా విక్రం, టౌ ర్నమెంట్ బెస్ట్ బౌలర్‌గా యోగేశ్వర్ సింగ్, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా హిశాంత్ నిలిచారని ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎ రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, కొండాపూర్ ఎస్సై హరిశంకర్, సభ్యులు మధుమోహన్ రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, కోచ్‌లు చంద్రమౌళి, ఇనాం ఉర్ రహమాన్, మహేందర్‌రెడ్డి, క్రీడాకా రులు పాల్గొన్నారు.

## గండమ్మ ఆలయంలో కార్పొరేటర్ పూజలు

రామచంద్రాపురం,అక్టోబర్ 25 : ఆర్సీ పురం డివిజన్‌లోని కానుకుంట జాతీయ రహదారికి పక్కనే ఉన్న గండమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవా రికి ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. నూతనంగా నిర్మించిన ఆలయం లో అమ్మవారిని ప్రతిష్ఠించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా వారికోత్సవాన్ని వైభ వంగా నిర్వహించారు. కార్పొరేటర్ బూరు గడ్డ పుష్పానగేశ్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు నరేందర్, గణేశ్, నాయకులు మల్లేశ్, సతీశ్ తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి పంచాయతీ సిబ్బంది ధర్నా

మునిపల్లి, అక్టోబర్ 25 : గ్రామ పంచా యతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు రమేశ్ గౌడ్ డిమాం డ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన మునిపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట మండలంలోని పంచాయతీ కార్మి కులు ధర్నా చేపట్టి సమస్యలు పరిష్కరించా లని వినతి పత్రం అందజేశారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

పటాన్‌చెరు, అక్టోబర్ 25 : రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి విద్యార్థి చేసే రక్తదానం ఆపదలో ఉన్న మరో వ్యక్తికి ఉపయోగపడుతుందని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు అన్నారు. శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయం జాతీయ సేవా పథకం విద్యార్థి విభా గాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పా టు చేశారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వారికి ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు విద్యార్థి నాయకులతో కలిసి గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ప్రశంసాపత్రాలను అంద జేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్యులు డాక్టర్ రాజేశ్, డాక్టర్ శైలజ అడ్మిని స్ట్రేషన్ హెడ్ మాధవి గీతం ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు

## 29న ఉమ్మడి జిల్లా క్రీడాకారుల ఎంపిక

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 25 : పాఠ శాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 29 ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి అమూల్యమ్మ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో బాస్కెట్ బాల్, స్కేటింగ్, స్విమ్మింగ్, త్రోబాల్ అండర్-14 , అండర్-17 బాల బాలికల ఎంపి కలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియకు హాజరయ్యే విద్యార్థులు తమ ఒరిజినల్ బోనాఫైడ్‌తో ఈ నెల 29న ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సూచించారు.

## ప్రీస్కూల్ సక్రమంగా నిర్వహించాలి

సిర్గాపూర్, అక్టోబర్ 26 : గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ నిర్వ హణ సక్రమంగా కొనసాగించాలని మం డల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత అన్నా రు. శుక్రవారం సిర్గాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలను అజీం ప్రేమ్ జీ ట్రస్టు సభ్యు లు మణి కుమార్‌తో కలిసి ఆమె తనిఖీ చేశారు. పిల్లల బరువు, ఎత్తు, వారి పౌష్టి కాహారం పట్ల వివరాలపై ఆరా తీశారు. అంగన్‌వాడీ టీచర్లు పార్వతి, సావిత్రి, పుష్పలత ఉన్నారు.

## 26న సీపీఎం రాష్ట్ర మహాసభలు

సంగారెడ్డి, అక్టోబర్ 25 : సీపీఎం పార్టీ రాష్ట్ర 4న మహాసభల సన్నాహక సమావే శాలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు శుక్ర వారం ఒక ప్రకటనలో కోరారు. 26న పోతిరెడ్డిపల్లిలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో ఉద యం 10.30గంటలకు సన్నాహన సమా వేశం ప్రారంభమవుతుందన్నారు. కార్యక ర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని జయరాజు పిలుపు నిచ్చారు.

## మూడు ఇసుక వాహనాలు సీజ్

కోహీర్, అక్టోబర్ 25 : మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులో ఉన్న నవ్య వెంచర్ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక లారీలను సీజ్ చేశామని డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్ శుక్ర వారం వెల్లడించారు. ఇసుక, ఎర్రరాయి, మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ఎక్క డైనా అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తే వెం టనే తమకు సమాచారం అందించాలని కోరారు.

## గ్రామాల్లో ఉపాధి పనులు చేపట్టాలి

సిర్గాపూర్, అక్టోబర్ 26 : ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి వెంకటే శ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీలో గ్రామస్తులతో సమావేశమై ఆయన గ్రామాభివృద్ధిపై చర్చించా రు. అనంతరం గ్రామంలోని శానిటేషన్ ప్రక్రి య పనులను పరిశీలించారు. ఏపీవో బస్వ రాజ్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

జహీరాబాద్, అక్టోబర్ 25 : మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయా లని మాల మహానాడు జహీరాబాద్ డివి జన్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ కోరారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన స మావేశంలో మాలల ఆత్మీయ సమ్మేళన గోడ పత్రికను అవిష్కరించారు. 27న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పీవీ రావు ప్రభుత్వ పాఠశాలలో జరిగే సమ్మే ళనానికి జహీరాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల నుంచి తరలిరావాల న్నారు. నాయకులు బాల్‌రాజ్, రాము లు, రవికుమార్, విష్ణు, రవీందర్, రాము లు, శివకుమార్ పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యను పరిష్కరించాలి

పుల్కల్, అక్టోబర్ 25 : కార్మికుల సమ స్యను త్వరగా పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రవీందర్ రెడ్డి అన్నా రు. సమాన పనికి సమాన వేతనం చెల్లించ డమే కాకుండా,దసరా,దీపావళి బోనస్‌ను ప్రకటించాలంటూ మహిళా కార్మికులు చేప ట్టిన నిరసన కార్యక్రమం శుక్రవారం మూ డో రోజుకు చేరింది. డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

మునిపల్లి,అక్టోబర్ 25 : మండల పరి ధిలోని బోడిశెట్‌పల్లి గ్రామానికి చెందిన పొట్టిగారి శ్రీకాంత్ ఇంట్లో గురువారం రాత్రి గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు అదు పులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు మునిపల్లి ఎస్సై రాజేశ్ నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బుధేరా పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని బోడిశె ట్‌పల్లిలో పేకాట ఆడుతున్న వారిని ఆదుపు లోకి తీసుకొని నిందితుల నుంచి రూ.48, 380 నగదు, మూడు ద్విచక్ర వాహనాలు, ఎనిమిది సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.